## 11

*రూపాంతరపు జీవితం*

*ఇచ్చు జీవితమై యుంది*

# ఇచ్చుటకు దైవికమైన ప్రేరకములు

## (2 కొరింథీయులకు 8; 9)

ప్రతి క్రైస్తవుడు ఇచ్చువాడైయుండాలని, తాను వర్ధిల్లిన కొలది యివ్వాలని దేవుడు ఎదురుచూస్తున్నట్టు ఎరుగును. మనం యివ్వాలా లేదా అనే ప్రశ్నను మనం చర్చించడం లేదు, మనం "ఎంత" యివ్వాలి అనేది మన అక్కరయైయుంది. మనం ఎంత యివ్వాలి అనేది "ఎందుకు?" అనేదాని మీద ఆధారపడుతుంది. క్రైస్తవుడు దేవుని కిచ్చుటలో గల ఉద్దేశాలు ఏమైయుంటాయి?

ఇవ్వాలని సువార్తికులు యితరులను హెచ్చరించినప్పుడు, ఆయా ఉద్దేశాలకొరకు వారిని అర్ధించవచ్చు – బడ్జెట్ తీర్చబడడానికి, ఉదాహరణకు, లేక పరలోకానికి వెళ్లడానికి లేక నరకాన్ని తప్పించుకొనడానికి. కొన్ని సార్లు అయోగ్యమైన ప్రేరకములు ఉపయోగించ బడతాయి: ఉదాహరణకు, మన యిచ్చుటనుగూర్చి డంబాలు చెప్పుకొనడానికి. అయితే మనం ఎందుకు యివ్వాలో దేవుడు మనకు చెప్పినట్టయితే, ఆలాటి ప్రేరకములు యోగ్యమైనవని మనం నిశ్చయిత కలిగియుండవచ్చు. "ఎందుకు" ఇవ్వాలో దేవుడు మనకు చెప్పినప్పుడు, దానిపై మనం దృష్టి నిలపడం ఒప్పగను!

ఆలాటి ప్రేరకములు దేవుడెప్పుడైనా ప్రసాదించునా? అవును 2 కొరింథీయులకు 8, 9ల్లో ఆ రెండు అధ్యాయాలలో, పౌలు దేవుని ఆత్మ ప్రేరణచేత కొరింథీ సంఘానికి వ్రాశాడు. యెరూషలేములో ఉన్న పేదలైన పరిశుద్ధుల అవసరాలు తీర్చడానికని సంవత్సరం క్రిందట వేసిన ప్లాన్ నెరవేర్చుడని అతడు వారిని ప్రోత్సహించుతున్నాడు. ఇవ్వడానికి దేవుడు ప్రసాదించిన ప్రేరణల ఉద్దేశానికి అతడు అప్పీల్‌చేశాడు. *ఇవ్వడానికి అవి దైవిక ప్రేరణలైయున్నాయి.* అలాటి ప్రేరకములను ఆలోచించలేము.

### ఇచ్చుట కృప గనుక మనం ధారాళంగా యివ్వాలి

2 కొరింథీయులకు 8ని పౌలు యిలా ఆరంభిస్తాడు: "సహోదరులారా, మాసిదోనియ సంఘములకు అనుగ్రహింపబడియున్న దేవుని కృపను గూర్చి మీకు తెలియజేయుచున్నాను" (1 వచనం). మాసిదోనియుల ఇచ్చుట దేవుని కృపయని యిక్కడ పౌలు మాట్లాడుతున్నాడు (1 వచనం).

2 కొరింథీయులకు 8, 9ల్లో, దేవునికిచ్చుట కృపయైయున్నట్టు పౌలు మాట్లాడుతున్నాడు. పరిశుద్ధులకొరకైన చందాను "ఈ కృపా కార్యము" అని వ్యక్తపరచబడింది (8:6, 7, 19;

9:14). వాస్తవానికి, పౌలు "ఇచ్చుటను దాదాపుగా" "కృపకు" సమానమంటున్నాడు. 2 కొరింథీయులకు 8:19లో ఈ కృపగల పనియని అతడు వర్ణించేది తరువాత వచనంలో "ఈ కృపతో కూడిన వరము" అంటున్నాడు.

ఇచ్చుటను కృపతో సమానమన్నట్టు కన్పించడంలో, పౌలు యొక్క అర్థమేమై యుంది? ఈ ప్రశ్నకు కనీసం రెండు జవాబులున్నాయి. *ఇచ్చుటకు దేవుడు మనకు సామర్థ్యం కలిగిస్తున్నాడు.* ఇచ్చుట కృప ఎందుకంటె అది ఈవి లేక బహుమానం. మనకు యిచ్చే సామర్థ్యం ఉంది ఎందుకంటె దేవుడు మనకు సామర్థ్యం కలిగిస్తున్నాడు. ఆయన దీన్ని ఎలా జరిగిస్తాడు? మనకు కలిగియున్న సమస్తాన్ని ఆయన మనకిచ్చాడు. *ఇవ్వాలనే మనస్సును ఆయన మనలో పెట్టాడు.* మనం యిచ్చేదాని ద్వారా దేవుడు తన కృపను కనుపరుస్తాడు. పేదలకు సహాయం చేయడంలోను, నశించినవారికి సువార్త ప్రకటించడంలో దేవుడు ఏమి చేయ గోరుతున్నాడో, ఆయన అది మనద్వారా జరిగిస్తాడు. మనం చేసే మంచిని దేవుడు చేస్తాడు. ఆలాగున, మనం యిచ్చుట ద్వారా మనుష్యులు దేవుని స్తుతించుతారు (2 కొరింథీయులకు 9:11-14). దేవుడు ఎలాటి వాడైయున్నాడు? ఆయన యిచ్చువాడు, ఆయన ప్రేమయైయున్నాడు; ఆయన కృపామయుడైయున్నాడు. ఇతరులు దానిని ఎలా తెలిసికొంటారు? దేవుడు ఎలాటి వాడో – ఆయన పిల్లలమైన మనము మనకు కలిగియున్న దానిలోనుండి ధారాళంగా యిచ్చుటవలన వారు తెలిసికొంటారు.

## మాసిదోనియుల మాదిరిని బట్టి మనం ధారాళంగా యివ్వాలి

మాసిదోనియుల మాదిరిని గూర్చి 2 కొరింథీయులకు 8:1-7లో మనం నాలుగు సంగతులు గమనిస్తాం.

### నిరుపేదరికంనుండి వారిచ్చారు

మనం వర్ధిల్లిన కొలది మనం యివ్వాలన్న సంగతి మనకు తెలుసు (1 కొరింథీయులకు 16:1, 2), గనుక ధారాళంగా యివ్వడానికి సూత్రమేమో మనకు తెలుసు; ఆస్తి + బాధ్యత = దాతృత్వం. అంటే, క్రైస్తవుడు ధనవంతుడైతే, అతని బాధ్యత ఔదార్యముగలవాడై యిచ్చునట్టు అతని బలవంతం చేస్తుంది. అయితే యిక్కడ కన్పించే సూత్రం వ్యత్యాసమైనది: సంతోషము + పేదరికము = దాతృత్వం [ఔదార్యం]! ఈ మాసిదోనియులు ధనవంతులు కారు. వాస్తావానికి వారు బహు శ్రమలవలన పరీక్షింపబడుతున్నారు, "నిరుపేదలైయున్నారు. అయినా;" వారు అత్యధికముగా సంతోషించిరి + వారి పేదరికము "దాతృత్వాన్ని బహుగా విస్తరింపజేసింది"!

ఆయనకు ధారాళంగా యివ్వడానికి ధనవంతులయ్యేవరకు వేచియుండునట్లు ప్రభువు మనలను ఎదురు చూచుటలేదని దీనినుండి మనం నేర్చుకుంటాం. ఆమె యొద్ద కేవలం రెండు కాసులు మాత్రమే ఉన్నా, పేద విధవరాలు ధారాళంగా యిచ్చింది (లూకా 21:1-4). ఆమె విషయంలో కూడా, సంతోషము + పేదరికము = దాతృత్వానికి సమానం చేయబడింది.

నీ సంగతి ఏమీ? నీవు యివ్వవలసినట్టు యివ్వ మొదలు పెట్టడానికి నీకు ఎక్కువ డబ్బు కూడేవరకు వేచియున్నావా? "నాకు రెండు మిలియన్ల డాలర్లు ఉన్నట్టయితే, ఒక మిలియన్ ప్రభువుకు యిచ్చి యుండేవాడనే" అని సువార్తికునితో అన్న మనిషిని పోలి నీవు ఉండవచ్చు. "జాన్ అది మంచిదే. కాని నీకు రెండు పందులుంటే నీవు ఏమి చేస్తావ్" అని సువార్తికుడు అతని అడిగాడు. "ఆ, అది న్యాయంకాదు, నాకు రెండు పందులున్నాయని నీకు తెలుసు." మనకు మిలియన్స్ వచ్చే వరకు వేచియుండవచ్చు, మనకు కలిగిన దానిలోనుండి ధారాళంగా యివ్వడానికి యిప్పటినుండే మొదలుపెడదాం.

**వారు ధారాళంగా యిచ్చారు**

వారి అత్యధికమైన సంతోషము మరియు నిరుపేదరికము "దాతృత్వమందు"! ధనముగా పొర్లిపారింది. కొరింథీయులు దాతృత్వం కలిగి యివ్వడానికి పౌలు వీరి దాతృత్వాన్ని వినియోగించాడు.

ఆలాగు యిచ్చుటను దేవుడు కోరుతున్నాడు. జ్ఞానులు ధారాళంగా యిచ్చారు (మత్తయి 2); బేతనియలోని మరియ ధారాళంగా యిచ్చింది (యోహాను 12:1-8); ఇచ్చేవారు ధారాళంగా యివ్వాలని చెప్పబడ్డారు (రోమా 12:8). తగినంత నీవు యిస్తున్నావో లేదో తెలిసికొనడానికి: "నేను ధారాళంగా యిస్తున్నానా?" అని నిన్ను నీవు అడుగుకో. నీవు యిచ్చునది ధారాళమయ్యింది అనే విషయాన్ని నీవు నిలబెట్టుకోలేకపోతే, అది దేవునికి ఆనందం కలిగించదు!

**వారు స్వేచ్ఛగాను, యిష్టపూర్వకంగాను యిచ్చారు**

వారు ఎలాగున యిచ్చారో దాన్ని ఆభినందించడానికిని, ఇచ్చుటలో వారి "స్టైల్" మననుండి ఎలా వ్యత్యాసంగా ఉండదో ఎరగడానికిని, నేడు ఎక్కువ స్థానిక సంఘాల్లో ఏమి జరుగుతుందో ఆలోచించు. ఒక అవసరత వస్తుంది. వారపు బడ్జెట్టుకు అవసరమైన సంగతియే కావచ్చు లేక ప్రత్యేకమైన అవసరతయే కావచ్చు. అప్పుడు సువార్తికుడు మరియు/లేక పెద్దలు ప్రకటన చేస్తారు: "మనకు యింత డబ్బు కావాలి దయచేసి సహాయం చేయండి." కానుకలు ఆమేరకు రావచ్చు; అది రాకపోవచ్చు, గనుక అనేక ప్రకటనలు, ప్రసంగాలు, ప్రకటన పత్రిక వ్యాసాలు వస్తూ ఉంటాయి. నాయకులు సభ్యులతో: "దయచేసి యివ్వండి! ఈ అవసరత తీర్చబడడానికి మనకు యింత డబ్బు అవరసమైయుంది, దయచేసి సహాయం చేయండి" అని *బతిమాలుతుండవచ్చు*!

మాసిదోనియ వారు ఎలా యిచ్చారో ఆలోచించు. అది ఏమి చెప్పుతుందో ఆలోచించు: వారు ధారాళంగా యిచ్చారు, "సామర్థ్యము కొలదియేగాక సామర్థ్యమునకు మించి, తమయంతట తామే అప్పగించుకొనిరి. ... యింతగా చేయుదురని మేమనుకొన లేదు."

దానంతటి అర్థమేమి? పౌలుకు మాసిదోనియవారికి మధ్య జరిగిన సంభాషణ యిలా ఉండవచ్చు:

మాసిదోనియులు: మేము వాగ్దానం చేసినట్టు, పౌలా మా యీవి యిదిగో.

పౌలు: చాలా వందనాలు. ఇక్కడ దాన్ని లెక్కించనిమ్ము. ... నేను ఎదురు చూచినదాని కంటె ఎక్కువ ఉందే.

మాసిదోనియులు: మేము యింత ఇవ్వదలచుకున్నాం.

పౌలు: మీ రాబడిప్రకారం మీరు యిస్తున్నారు.

మాసిదోనియులు: మేము యివ్వదలచుకున్నాం; తాము వర్ధిల్లిన కొలది క్రైస్తవులు యివ్వవలసియుంది.

పౌలు: ఇది తప్పక మీరు వర్ధిల్లినదానికంటె ఎక్కువే; ఇది మీరు యివ్వగలిగిన దానికంటె ఎక్కువే. మీరు ఎంత పేదలో నాకు తెలుసు, ప్రస్తుతము మీరు ఎంతటి తీవ్ర కష్టాల్లో ఉన్నారో నేనెరుగుదును. ఇంత నిజంగా మీరు యివ్వలేరు!

మాసిదోనియులు: అయితే మేము యివ్వాలనుకున్నాం; ప్రభువు మాకొరకు చేసిన దాని విషయమై మేము బహుగా ఆనందిస్తున్నాం – ఇతరులతో మేము పంచుకొనడానికిని అవకాశం వచ్చినందుకు మేము ధన్యులం!

పౌలు: అత్యధికమైన మీ సంతోషాన్ని నేను అభినందిస్తున్నా, కాని యింత చేయనియ్య డానికి నేను యిష్టపడను – మీరు పేదలు; మీరు దీన్ని చేయజాలరు; యిది న్యాయం కాదు! ఇతరులకు సహాయం చేయడానికి మిమ్మును మీరు యింకను దారిద్ర్యతలోనికి జారిపోవడం సరికాదు! దీనిలో కొంత డబ్బు అయినా వెనుకకు తీసికొనండి!

మాసిదోనియులు: లేదు, పౌలా, మేము అలా చేయం! యెరూషలేములో ఉన్న బీదలైన పరిశుద్ధులకు సహాయం చేయగలుగుట ఉపకారంగా మేము భావిస్తున్నాం – వారు మీకు క్రీస్తునందు సోదరసోదరీలైయున్నారు – మేము చేయగలిగిన దానికంటెను యింకా ఎక్కువ డబ్బు వారికి అవసరం. నీవు దీనినంతటిని తీసికొని వెళ్లవలసినదే!

పౌలు: లేదు, నేను తీసికొని వెళ్లతాను! మీరు చాలా ఎక్కువ యిస్తున్నారు! మీరు అంత ఎక్కువ యివ్వకూడదు. ఇదిగో, దీన్ని వెనుకకు తీసికొనండి.

మాసిదోనియులు: మేము వెనుకకు తీసికోము. నీవు దాన్ని తీసికొని వెళ్లు; ఇచ్చుట లో మేము పట్టిన పట్టు విడువము.

పౌలు: మీరు చాలా యిస్తున్నారని నేను అంటున్నా!

మాసిదోనియులు: నీవు దాన్ని తీసికొనివెళ్లాలని మేము పట్టుపడుతున్నాం; మేము దాన్ని స్వేచ్ఛగా యిస్తున్నాము, మేము బలవంత పెట్టబడినందున కాదు.

పౌలు: లేదు, లేదు, లేదు! మీడబ్బును నేను యింత తీసికోను!

మాసిదోనియులు: సరి, మేము పట్టు పట్టినా నీవు వినకుంటే, మేము నిన్ను బతిమాలుతున్నాం! మా మోకాళ్లమీద మేము వేడుకొంటున్నాం, మా ఈవి అంతా, తీసికొని పో. మేము యివ్వదలచుకున్నదంతా యివ్వనిమ్ము. హృదయపూర్వకంగా మేము బతిమాలుతున్నాం.

పౌలు: కాని, మీరు బహు ఎక్కువగా యిస్తున్నారు ...

మాసిదోనియులు: మేము మనవి చేస్తున్నాం; హృదయ పూర్వకంగా బతిమాలుతున్నాం: దయచేసి, మమ్మును యివ్వనియ్యండి ...

పౌలు: సరి, నేను మీ ఈవిని తీసికొని వెళ్లుతున్నా, మీ రాబడికి అధికమైనదైనా మీరు మమ్మును వేడుకొంటున్నారు గనుక ఈ సత్క్రియలో మీరు పాలు పొందులాగున ...

ఇప్పుడు మన ప్రశ్న యిది: మాసిదోనియవారితో మన యిచ్చుట ఎలా పోల్చబడు తుంది? వారి యిచ్చుటతో నీతి పోలికకు నిలిచే వ్యక్తులుగా మనం ఎంతయివ్వవలసి యుంటుంది? మన వారపు చందా ఎంత అయ్యుంటుంది.

**మొదట వారు తమ్మును తాము అప్పగించుకున్నారు**

"ఇదియుగాక మొదట ప్రభువుకును, దేవుని చిత్తమువలన మాకును, తమ్మును తామే అప్పగించుకొనిరి" అని పౌలు చెప్పాడు. మాసిదోనియులు ధారాళంగా యివ్వడం ఆశ్చర్యం లేదు! మొదట వారు తమ్మును అప్పగించుకొనిరి! క్రీస్తుకు నిన్ను నీవు పూర్ణంగా సమర్పించుకొనడం వలన మొదట నిన్ను నీవు అప్పగించుకున్నట్టయితే, అప్పుడు ధారాళంగా యివ్వడం జరుగుతుంది.

తంటా ఏమంటే, క్రీస్తు శిష్యులమైనంత మాత్రాన మన డబ్బు ఉపయోగం బాధింపబడకూడదనే భావన మనకుంది. కార్టూనులో చిత్రించిన తీరులోనే మనం చేయ ప్రయత్నిస్తాం. ఒక మనిషి బాప్తిస్మం పొందినట్టు అది సూచించింది. ఒక చెయ్యి తప్ప, అతడంతా నీళ్ల క్రింద ఉన్నాడు – తన పర్సు గట్టిగా పట్టి, తన చేతిని నీళ్లకు పైగా ఉంచాడు. దానిక్రింద ఈ వ్రాత ఉంది: "నా పాకెట్ బుక్కు తప్ప ప్రతీదీ ప్రభుకే." మన పాకెట్‌బుక్ తప్ప యేసుకు మన సమస్తం సమర్పింపవచ్చు! అది నిజమైన మార్పుకాదు. "సమస్తము యేసుకు" అంటే, పాకెట్‌బుక్ – డబ్బు – మరియు సమస్తం!

పత్రిక యొక్క ఈ భాగాన్ని ఈ విన్నపంతో పౌలు ముగిస్తున్నాడు, "మీరు ప్రతివిషయములో, అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును మీకు మాయెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో ఆలాగే మీరు ఈ కృపయందు కూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి" (2 కొరింథీయులకు 8:9). దీని పోలి మనమేదేని చెప్పవచ్చు. సంఘము అనేక విషయములందు అభివృద్ధి పొందుతుంది. మా స్నేహభావానికి, ఒకరి పట్ల ఒకరికి గల శ్రద్ధకు, మీ శ్రేష్ఠమైన ఉపదేశకులు, ప్రభువు పనిలో నమ్మకమైన ప్రయాసలు, మిషన్ పనిలో మీ పాలుపొంపులు, యితర స్థలాల్లో ధర్మ కార్యాలు వీటన్నిటిలో మీరు వృద్ధిపొందినవారే కావచ్చు. "ఈ కృపయందు మీరు అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి" నేను మీకు యిప్పుడు సవ్వాలు విసురుతున్నాను – యిచ్చుటయను కృపలో! లోకానికిని సహోదరత్వానికిని ఔదార్యములో మాదురులుగా ఉండ నేర్చుకుందాం!

## ప్రభువు పట్ల మనకున్న ప్రేమను బట్టి ధారాళంగా యివ్వాలి

2 కొరింథీయులకు 8:8లో, కొరింథీయుల ఈవి వారి ప్రేమ ఎంత యథార్థమైనదో పరీక్షింపబడుతుందని పౌలు అంటాడు. వచనం 24లో అతడిలా అంటున్నాడు: "కాబట్టి మీ ప్రేమ యథార్థమైనదనియు మీ విషయమైన మా అతిశయము వ్యర్థము కాదనియు వారికి సంఘముల యెదుట కనుపరచుడి." నీవు యిచ్చేది, నీవు యివ్వగలిగినదానితో పోల్చితే, నీవు దేవుని ఎంతగా ప్రేమిస్తున్నావో రుజువౌతుంది!

ఆయనకు యిచ్చునట్లు ప్రభువును మనం ఎందుకు ప్రేమించాలి?

2 కొరింథీయులకు 8:9లో పౌలు యిలా అంటున్నాడు, “మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురుగదా? ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీనిమిత్తము దరిద్రుడాయెను.” ప్రభువు మనకొరకు ఏమిచేశారు? ఆయన ధనవంతుడైయున్నాడు, ... పరలోకంలో తనదైన మహిమను ఊహించు! ఆయన దరిద్రుడయ్యారు ... “భూమిమీద ఆయన ఎంతటి దరిద్రుడయ్యారో,” మరియు మనకొరకు ఆయన మరణమెట్టిదో ఆలోచించు. ఆయన యిష్టపూర్వకంగా ఎందుకు అంతటి త్యాగంచేశారు? “మీరు ధవంతులు కావాలని.” క్రీస్తులో లేకున్నప్పుడు మనం నశించినవారమై, నిరీక్షణలేనివారమై, ఆత్మసంబంధంగా పేదరికంచే కొట్టబడినవారం. ఇప్పుడు మనం ఎలా నిలిచియున్నాం? మనకు రక్షణుంది, పరిశుద్ధాత్మ ఉన్నాడు, పరలోకపు నిరీక్షణ ఉంది. మనం గతంలో దరిద్రులం, ఇప్పుడు మనం భాగ్యవంతులం! మనకు సొత్తు ఎక్కడనుండి వచ్చింది? “ఆయన దరిద్రుడగుట ద్వారా నీవు ధనవంతుడయ్యావు.” క్రీస్తునుండి! ఆయన పరలోకాన్ని వీడినందున, నీవు పరలోకానికి వెళ్లగలుగుతున్నావు! అంతకన్నాయింకా ఏమి ధనవంతులం కాగలం?

దేవుని వరానికి తగిన ప్రత్యుత్తరమేమి? మనం దేవుని ప్రేమించాలి, మరియు మనం ప్రేమించినందున, మనం యివ్వాలి! నీవు దేవుని ఎంతగా ప్రేమిస్నున్నావు? ప్రేమిస్తున్నానని చెప్పినంత మాత్రాన నీవు ఆయనను ప్రేమిస్తున్నట్టు రుజువు కానేరదు. నీ ప్రేమను ప్రదర్శించడానికి, ఆయనకు యిమ్ము! నీవు యిచ్చినప్పుడు, “నేను దేవుని యింతగా ప్రేమిస్తున్నా”నని చెప్పు. నీ ప్రేమకు రుజువుగా నీ యిచ్చుటతో (కానుకతో) సంతృప్తిపడుతున్నావా?

## మన వాగ్దానాలు నెరవేర్చడానికి మనం ఇవ్వవలసియుంటుంది

2 కొరింథీయులకు 8:10–15ను ఆలోచించు.

ఎలా యివ్వాలని దేవుడు మనలను కోరుతున్నాడు? “సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును” (2 కొరింథీయులకు 9:7). అంగీకారయోగ్యమైన కానుక యిష్టపూర్వకమైన – ఏమి యివ్వాలి; *సంతోషంగా యిష్ట పూర్వకంగా* – బలవంతంగా కాక; *వ్యక్తిగతంగా* – నీ కొరకు మరొకరు యివ్వరు – ప్లాను వేసికొన్నట్టు – తన హృదయములో నిశ్చయించుకున్న ప్రకారము ప్రతివాడును యివ్వాలి.

పౌలు అవసరతను తీర్చడానికి సంవత్సరానికి ముందే కొరింథీయులు తీర్మానించుకున్నారట (2 కొరింథీయులకు 8:6, 10; 9:2). వారు ఏమి ప్లాన్ చేశారో దాన్నిచేయుడని అపొస్తలుడు వారిని అడుగుతున్నాడు. వారికి “సిద్ధమనసు” ఎలాగు కలిగెనో, ఆలాగే మీ కలిమికొలది “సంపూర్తియగునట్లు” మీరు ఆ కార్యమును ఇప్పుడు తీర్చుడి అని అంటున్నాడు (2 కొరింథీయులకు 8:10, 11). వారు ఆ వాగ్దానాన్ని ఎందుకు నెరవేర్చాలి? కొరింథీయులు ఏమి వాగ్దానం చేశారో దానినంతటిని అతడు తెలిపాడు – ఇప్పుడు వారు యివ్వడంలో తప్పిపోయారంటే, పౌలు అవమానపరచబడతాడు,

వారును అవమాన పరచబడతారు! (2 కొరింథీయులకు 9:1–5).

ఈ విషయాన్ని మనకు ఎలా వర్తింప చేసికొంటాం? మొదట, మన కానుకను ప్లాన్ చేయనవసరముందని గుర్తుంచుకోవాలి. రెండవది, సాధ్యమైనంతమట్టుకు, యిచ్చుటను గూర్చి మనం దేవునికి వాగ్దానం చేసినప్పుడు, ఆ వాగ్దానాన్ని నెరవేర్చాలని మనం గుర్తుంచుకోవాలి. మూడవది, మనం క్రైస్తవులమైనప్పుడు, ఒక విధంగా, మనం ధారాళంగా యిస్తామని దేవునికి వాగ్దానం చేసినట్టు గుర్తించుకోవాలి. మనలను మనం దేవునికి యిచ్చివేసికొన్నప్పుడు మనం చేసిన సుభప్రధమైన వాగ్దానాన్ని మనం యివ్వడంలో తప్పిపోయినప్పుడు దాన్ని నెరవేర్చడంలో తప్పిపోతాం.

## మనం ఇవ్వాలి ఎందుకంటె మన కానుక యథార్థంగా అందించబడుతుంది

2 కొరింథీయులకు 8:16–9:5 గూర్చి ఆలోచించు. కానుకలు యథార్థంగా అందించడానికి పౌలు ఏలాటి ఏర్పాటు చేశాడో గమనించు. ఆ పని నిజాయితిగా జరిగించబడడానికి గాను ఆయా స్థానిక సంఘాలనుండి తనతో పయనించడానికి మంచి మనుష్యులను ఏర్పాటు చేశాడు. ఈలాటి ఏర్పాట్లలో అతని ఉద్దేశమేమంటే: "మరియు మేమింత విస్తారమైన ధర్మము విషయమై పరిచారకులమైయున్నాము గనుక దానిని గూర్చి మా మీద ఎవడును తప్పుమోపకుండ మేము జాగ్రత్తగా చూచుకొనుచు అతనిని పంపుచున్నాము. ఏలయనగా ప్రభువు దృష్టియందు మాత్రమే గాక మనుష్యుల దృష్టియందును యోగ్యమైన వాటిని గూర్చి శ్రద్ధగా ఆలోచించుకొనుచున్నాము" (2 కొరింథీయులకు 8:20, 21).

దీని నుండి మనం రెండు విషయాలు నేర్చుకోవాలి: (1) "ప్రభువు దృష్టియందు మాత్రమే గాక మనుష్యుల దృష్టియందును యోగ్యమైన" వాటిని గూర్చి శ్రద్ధగా ఆలోచించుకొనులాగున సంఘ విషయాలలో వారి పాలన ఘనమైనదిగా ఉండునట్లు నాయకులు చూచుకోవాలి. (2) సంఘపు ధనాన్ని యథార్థంగా ఖర్చు పెట్టడానికి సంఘ నాయకులు గొప్ప శ్రద్ధ చూపుతున్నందున, క్రైస్తవులు ధారాళంగా యివ్వడానికి యిష్టపడాలి.

## ఇచ్చుట ద్వారా జరిగించే మేలునుబట్టి మనం యివ్వాలి

2 కొరింథీయులకు 9:6–15ను మనం కలిసి చదువుదాం.

### మన నిమిత్తం

కొరింథీయులు సమృద్ధిగా యిచ్చారంటే, దేవుడువారికి ప్రతి దీవెనను సమృద్ధిగాయిస్తాడు. అందునుబట్టి ప్రతి సత్కార్యము జరిగించడానికి వారికి ఎల్లప్పుడు అన్నిటిలో సర్వసమృద్ధి ఉంటుంది; విత్తువానికి విత్తనమును తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి విస్తరింపజేసి; మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్య భాగ్యములు గలవారగునట్లు, మీ నీతి ఫలములు వృద్ధిపొందించును.

తగినంత యివ్వనందున ప్రభువు పనిలో మనం ఫలభరితులముగా లేనివారంగా ఉండవచ్చు.

**ఇతరుల నిమిత్తం**

2 కొరింథీయులకు 9:12, 13 గమనించు. కొరింథీయుల ఈవి "పరిశుద్ధుల అక్కరల నిమిత్తము అందించబడేది," యితరులు కూడా మేలుపొందుతారు.

మన కానుకల ద్వారా ఎన్ని అవసరతలు తీర్చబడతాయి? కూడడానికి సౌకర్యమైన స్థలం, క్లాసుల్లో బైబిలు చదివే అవకాశం, క్రమబద్ధంగా ప్రీచింగ్. సభ్యులు కానివారు క్రమముగా ఉపదేశించబడుతున్నారు, మన ధర్మ కార్యక్రమం ద్వారా ప్రజలు సహాయం పొందుతారు, యితర స్థలాలలో నశించినవారు రక్షించబడేలా సువార్త వినిపించబడుతుంది. నీవు యిచ్చునప్పుడు నీ రుపాయిలు చేసేమేలు నిత్యత్వంలోనే తెలియబడుతుంది!

**దేవుని నిమిత్తం**

ఒక విధంగా, మనం యిచ్చేది ఏదియు దేవునికి లాభంచేకూర్చదు. మన కానుకలు దేవుని బ్రతుకుకు అవసరం ఉండదు. అయితే, యింకొక భావంలో, దేవునికి మన సహాయం అవసరం. మానవ జాతికి రక్షణను తెచ్చే దేవునికి ఒకే మార్గం తన ప్రజల ద్వారా ప్రకటింపబడడమే. మనలను మనం, మన డబ్బు దానికొరకు సమర్పించడంలో తప్పిపోయినట్టయితే, మరొవిధంగా రక్షింపబడేవారు సహితం నశించిపోతారు. అందరు రక్షింపబడాలని దేవుడు కోరుతున్నందున (2 పేతురు 3:9), అలా జరగడం ఆయన యిష్టపడడు.

అయితే, కొరింథీయుల కానుక "దేవునికి కృతజ్ఞతాస్తుతులు" చెల్లించడంలోను, "దేవుని మహిమపరచబడడంలోను" ఫలిస్తుంది. అలాగే, మన కానుకలవలన ఎంత మేలు జరుగుతుందో అంత ఎక్కువగా మనుష్యులు దేవుని స్తుతించుతారు! అంటే, వాస్తవంగా, మన గురి మనకు మహిమ తెచ్చుకొనడం కాదు "మనుష్యులు మన సత్క్రియలను పరలోకమందున్న (మన) తండ్రిని మహిమపరచునట్టు వారియెదుట మన సత్కార్యములను కనుపరచాలి" (మత్తయి 5:16).

**సహోదరత్వం కొరుకు**

యూదయలో ఉండే యూదులైనవారి మధ్యగల సంఘాలకు పౌలు ప్రకటించిన అన్యజనుల మధ్యగల సంఘాలకును నడుమనున్న వ్యత్యాసాలను మెరుగుపరచడం పౌలు యొక్క ప్రధానమైన ఉద్దేశమై యుండవచ్చు. యెరూషలేమునకు ఉపకార ద్రవ్యం పంపడంవలన అన్యజనులలోనున్న క్రైస్తవులు యూదులలోనుండి వచ్చిన క్రైస్తవుల పట్ల తమ ప్రేమను కనుపరచువారైయుందురు. మరియు సహోదరత్వంలో యిరు పక్షాలు – యూదులు అన్యజనులు – ప్రేమయందు కలిసియుండ దగ్గరకు తేబడ్డారు.

సంఘములో ఒకరికొకరు సహాయము చేసికొన్నప్పుడు యిలాగే, యిప్పటికి సంభవిస్తుంది; రెండు స్థానిక సంఘాలు కూడా సమీపంగా తేబడతాయి. దీనికి తోడు, సంఘం యిచ్చే ప్రతి సారి అది మనకందరికి సహాయం చేస్తుంది. పోలెండులో కరవుచే బాధింప

బడుతున్న వారికి అనేక సంఘాలు సహాయం యిచ్చినప్పుడు, సహోదరత్వమంతా వారి ఔదార్యాన్నిబట్టి మేలుపొందారు.

## ఆయన మనకొరకు చేసినదాన్నిబట్టి ఇచ్చుటకు దేవుడు మనలను ప్రోత్సహిస్తున్నాడు

రెండవ కొరింథీయులకు 9:15యిలా అంటుంది: "చెప్ప శక్యముకాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము." దేవుడు మనకు ఏమియిచ్చాడో దానిని బట్టి మనం యివ్వాలని తెలుపుతుంది.

దేవుడు మనకు ఎన్ని ఈవులనిచ్చాడు? మనం కలిగియున్న శ్రేష్ఠమైన ప్రతిదీ ఆయననుండి కలిగిందే! అయితే ఒకవేళ "నమ్మశక్యము కాని వరముంది" – వర్ణించగల మన శక్తులనన్నిటిని దిక్కరించునంత గొప్పది ఒకే ఒక వరం! అది ఏమి? మనం రక్షింపబడునట్లు తన కుమారుడు మరణించునట్టి వరము. ఆ వరమును గూర్చి పౌలు యిలా అన్నాడు "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8, 9; యోహాను 3:16; 1 యోహాను 3:16; ఎఫెసీయులకు 3:18, 19లను కూడా చూడు).

ప్రభువుకు ఎక్కువగా యివ్వడానికి ఎంతటి అద్భుతమైన ప్రేరికముంది! మనం దాతృత్వముగలిగి యివ్వగలవారమని తలంచినప్పుడు, మన ప్రేమ, మన కనికరము, మన ఈవులను దేవుని ఈవితో పోల్చవలసియుంటుంది!

## ముగింపు

నిన్ను నీవు సమర్పించుకున్నావా? ఇచ్చుటద్వారా పరలోకానికి నీ మార్గాన్ని కొనలేవు. దేవుని ప్రేమకు విశ్వాసంతోను విధేయతతోను స్పందించినందువలన నీవు పరలోకానికి వెళ్లతావు. అలా నీవు జరిగించినప్పుడు, క్రీస్తు రక్తముచే నీ పాపాలు క్షమించబడతాయి. తరువాత – నీ డబ్బు నీ సమస్తము – పరలోకానికి టిక్కెట్ కొనడానికి కాదు – కాని దేవుడు నీకొరకు ఏమిచేశాడో దానికి కృతజ్ఞత చెల్లించడానికి మాత్రమే. నిన్ను నీవు అప్పగించుకో ... కృప చేత రక్షింపబడినవాడవైయుండు ... నీ డబ్బు యివ్వడమనేది వాటిని వెంబడిస్తుంది.